ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 22 జూలై, 2024 | పేజీలు :4

## దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్



**ప్రజా పక్షం / వేములవాడ టౌన్:** గురు పౌర్ణమిని పర్వదినాన్ని పునస్కారించుకొని ఆదివారం వేముల వాడ పట్టణంలోని మార్కండేయ నగర్, తిప్పాపూర్ సాయిబాబా ఆలయంల్లో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వేములవాడ శాసనసభ్యులు ప్రజలందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులకు శీఘ్ర దర్శనం కలిగేలా, ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ వారాల దేవయ్య, కాంగ్రెస్ నాయకులు తూం మధు, పాత సత్యలక్ష్మి , కొత్త అనిల్ కుమార్, కొక్కుల రాజు, కనికరపు రాజు, పి ఏ గోలి శ్రీనివాస్, ఆలయ అర్చక బృందం కాంగ్రెస్ నాయకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖాతాదారుల సేవే గాయత్రి బ్యాంక్ లక్ష్యం

* 45 శాఖలతో రూ.లు 2843 కోట్ల వ్యాపారం
* మల్టిస్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకుగా గాయత్రి బ్యాంక్ అవతరణ
* గాయత్రి అర్బన్ బ్యాంక్ చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి.
* బ్యాంక్ డిపాజిట్లలో 11.67 శాతం వృద్ధి.
* బ్యాంక్ సిఈవో వనమాల శ్రీనివాస్ వెల్లడి.

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ఖాతాదారుల సేవే లక్ష్యంగా పని చేస్తూ 45శాఖలతో రూ.లు 2843 కోట్ల వ్యాపారంతో అభివృద్ధి పథంలో గాయత్రి అర్బన్ బ్యాంక్ ఉందని బ్యాంక్ చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి అన్నారు. జగిత్యాలలో ఆదివారం జరిగిన గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సర్వ సభ్య సమావేశంలో చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బ్యాంక్ స్థాపించిన 24 సంవత్సరాల కాలంలో 7లక్షల 25వేల మంది వినియోగదారులను కలిగి 2843.44 కోట్ల వ్యాపారాన్ని కలిగి మల్టిస్టేట్ కో ఆపరేటివ్‌బ్యాంకుగా అవతరించిందని పేర్కొన్నారు. అభివృద్ధికి కారణమైన బ్యాంక్ ఖాతాదారులకు సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బ్యాంకుకు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఆధార్ అనుసంధాన పేమెంట్ సేవలను ప్రారంభించామని, అలాగే యూపిఐ సేవలు కూడా ప్రారంభించామని అన్నారు. 344 బ్యాంకింగ్ కరస్పాండెంట్‌ను నియమించి వినియోగదారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకువచ్చామని అన్నారు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రూ.లు 22కోట్ల 44లక్షల నికర లాభాన్ని నమోదు చేసుకుని స్టాటుటరీ ఆడిటర్లచే ఏ క్లాస్ బ్యాంకుగా వర్గీకరించబడ్డామని లక్ష్మణ్ రెడ్డి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి 3500 కోట్ల వ్యాపార లక్ష్యాన్ని 1లక్ష నూతన ఖాతాదారులను సేకరించే సంకల్పంతో పని చేస్తున్నామని అన్నారు. రిజర్వ్ బ్యాంక్ అనుమతితో ఆరు బ్రాంచీలు గల యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకును గాయత్రి బ్యాంకులో గత నెలలో విలీనం చేసుకోవడం జరిగిందన్నారు. అంతే కాకుండా నూతనంగా ఇప్పటివరకు 16 బ్రాంచీలు ప్రారంభించామని ఇందులో 8 హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో మిగతా 8బ్రాంచీలను తెలంగాణలోని పలు పట్టణాలలో ప్రారంభించామని తెలిపారు. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని ముఖ్య పట్టణాలలో మరో 21బ్రాంచీలను ప్రారంభించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని, తద్వారా మొత్తం 66 బ్రాంచీల నెట్‌వర్క్ కు గాయత్రి బ్యాంక్ చేరుకోబోతుందని అన్నారు. ఆర్‌టిజిఎస్ ఇంటర్ నెట్ బ్యాంకింగ్ వంటి సేవలను అందుబాటులోకి తేనున్నామని అన్నారు. బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ మార్చి 2024 నాటికి ఆడిటెడ్ జమ, ఖర్చు, ఆస్తి అప్పులు, లాభ నష్టాల నివేదికలను సమావేవంలో సమర్పించారు. బ్యాంక్ ఖాతాదారుల సేవే లక్ష్యంగా ఏఈపిఎస్, యూపిఐ, మొబైల్ బ్యాంకింగ్, టోల్‌ఫ్రీ బ్యాంకింగ్, ఐఎంపిఎస్ వంటి సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 344 బ్యాంకింగ్ కరస్పాండెంట్‌లను నియమించామని అన్నారు. త్వరలో మరిన్ని గ్రామాలకు బిసి సేవలను విస్తరింపజేస్తామని అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 90 ఆన్సైట్ ఏడిఎంల ద్వారా రూ.లు 1342.74 కోట్ల ఏటిఎం లావాదేవిలను, 462.39 లక్షల సంఖ్యలో యూపిఐ లావాదేవిలను నమోదు చేశామని



తెలిపారు. తమ వంతు సామాజిక బాద్యతగా బ్యాంక్ నందు సేవింగ్ ఖాతా పై లక్ష రూ.ల ప్రమాద భీమా సౌకర్యాన్ని అందించడం జరుగుతుందని ఇట్టి స్కీం ద్వారా ఇప్పటి వరకు ప్రమాదవశాత్తు మరణించిన 566 మంది ఖాతాదారుల కుటుంబాలకు 1లక్ష రూ.ల చొప్పున అందించి వారి కుటుంబాలకు ఆసరగా నిలవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాదారులైన బొమ్మకంటి గణపతి, అమందు గంగారాం, పోటువత్తిని శంకరయ్యల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 1లక్ష రూ.ల చొప్పున ప్రమాదభీమా చెక్కును చైర్మన్, సీఈవోలు అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉపాధ్యాక్షులు మన్నె సౌజన్య, డైరెక్టర్లు ఏ. రాజిరెడ్డి, ఎ. సత్యం, వై. అశోక్, కే. శ్రీనాథ్, బి. విజయ్, వాసాల మాధవి, ఎస్. రవి కుమార్, ఆర్. సతీష్, సభ్యులు, ఖాతాదారులు, సహకార అధికారులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## శునకాలతో జనం బెంబేలు..

* రోడ్లపై బైకులు, కార్లను వెంటాడిస్తున్న శునకాలు.
* పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులకు భయాందోళనలు.
* బలమైన చట్టం ఉండడం కారణంగా ఏం చేయలేకపోతున్న అధికారులు

**ప్రజాపక్షం/బుగ్గారం :** కుక్క విశ్వాసానికి మారుపేరు కానీ ఇప్పుడు ఆ కుక్కతో ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. రోజు రోజుకు కుక్కల దాడులతో భయాందోళనలు రోడ్డు మీద ప్రయాణించే ప్రయాణికులతో పాటు విద్యార్థులు చిన్న పిల్లల ప్రతి ఒక్కరు కుక్కలు బెడదతో భయపడాల్సిందే రాష్ట్రంలో అక్కడక్కడ కుక్కల దాడుల్లో ప్రాణాలు పోతున్న అధికారులు ఏం చేయలేకపోతున్నారు. ఎందుకంటే కుక్కలను చంపకూడదని చట్టం ఉండడం చేత. కానీ నియంత్రణ చర్యలు చేపట్టాలి. బుగ్గారం మండల కేంద్రంలో చూస్తే బస్టాండ్ ప్రాంగణంలో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో కుక్కల సమస్య అధికంగా ఉంది. గుంపులు గుంపులుగా తిరుగుతున్న శునకాలతో పాఠశాలకు వెళ్లినా పిల్లలు క్షేమంగా ఇంటికి వస్తారో లేదో అని తల్లిదండ్రులు కంగారు పడాల్సి వస్తుంది. వివిధ పనులపై ఇళ్ల నుండి బయటకు వచ్చే వ్యక్తులు కుక్కలు కనిపిస్తే దూరంగా వెళ్లాల్సి వస్తుంది. బుగ్గారం టౌన్‌లో కొన్ని ప్రాంతాలలో చికెన్, మటన్ దుకాణాలు, కిరాణం దుకాణాల వద్ద శునకాలు మనుషులపైకి విపరీతంగా అరుస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కానీ అధికారులు ఎలాంటి నియంత్రణ చర్యలు చేపట్టడం లేదు. ఈ సమస్య చాలా కాలం నుండి ఉన్నప్పటికి పంచాయితీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదే కాకుండా కుక్కల సంతతి విపరీతంగా పెరుగుతుంది. ఒక కుక్క సాధారణంగా రెండు నెలలకు ఒకసారి గర్భం దాలుస్తుంది. ఏడాది కాలంలో పదుల సంఖ్యలో పిల్లలకు జన్మనిస్తుంది. కాగా ఈ కుక్కలను నియంత్రించడానికి ఏదైనా నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. నియంత్రణ చర్యలు చేపట్టకపోతే రానున్న రోజుల్లో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని, ఇక నైనా పంచాయతీ అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## మహాలక్ష్మీ అమ్మవారికి బోనం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం వినాయక్‌నగర్ లక్ష్మీ సిల్క్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాలక్ష్మీ అమ్మవారి బోనాల పండగ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని బోనం ఎత్తుకుని మహాలక్ష్మీ అమ్మవారికి సమర్పించి మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ పండగలలో ఒకటి బోనాల పండగ అని రాష్ట్రవ్యాప్తంగా ఆషాఢ మాసంలో ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో బోనం తీసి అమ్మవారిని కొలవడం అనవాయితీగా వస్తుందని, భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజలు చేసి నైవేద్యం సమర్పించడం జరుగుతుందని, సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు మురిసేలా అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోజా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని పూజించడం జరుగుతుందన్నారు. బోనం తీసి స్వయంగా అమ్మవారే తమ ఇంటికి వచ్చినట్లు భక్తులందరూ భావిస్తారని అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని అమ్మవారు ఇందూరు నగర ప్రజలందరిని అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పోరేటర్ పంచరెడ్డి లావణ్య లింగం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఆనంద్, పవన్, కార్తీక్, ముందడ పవన్, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

ప్రజా పక్షం/ ఇచ్చోడ : గురు పౌర్ణమి వేడుకలను ఆది వారం ఇచ్చోడ మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఇచ్చోడ లోని సాయిబాబా, పోచమ్మ, విఠలేశ్వర ఆలయం, సిరిచెల్మలోని మల్లికా ర్జునాలయం, పట్వారీగూడలోని రామాలయంలో భక్తు లతో కిటకిటలాడాయి. ఇచ్చోడలోని పోచమ్మ, మహ లక్ష్మీ ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక నైవేద్యాలను మహిళలు సమర్పించుకుని మొక్కు లను చెల్లించుకు న్నారు. సాయిబాబా ఆలయంలో భక్తులు భజన కీర్త నలు చేపట్టారు.

తల్లిదండ్రుల తర్వాత గురువుకే ప్రాధాన్యత

శ్రీశ్రీ నారాయణ మహరాజ్

సనాతన హైందవ ధర్మంలో తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుకే దక్కిందని వైష్ణవి సంస్థాన్ పీఠాధిపతి శ్రీశ్రీ నారాయణ మహారాజ్ పేర్కొన్నారు. గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని ఆదివారం పట్వారీగూడ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మహరాజ్ భక్తులను ఉద్దే శించి మాట్లాడారు. మనిషి పుట్టినప్పటి నుంచి మరణిం చేదాక ప్రతి క్షణం ఏదో ఒక కొత్త విష యాన్ని నేర్చు కుంటూనే ఉంటాడని, అందులో కొంత తల్లిదండ్రుల వద్ద, మిగిలినదంత గురువు దగ్గరే నేర్చుకుంటాడని



అన్నారు. అనంత రం భజన కీర్తనలు, ప్రవచనాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్ర మంలో మండ లంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, మహి ళలు తదితరులు పాల్గొన్నారు.

## సుడాచైర్మన్‌ను కలిసిన ఇల్లందకుంట మండల కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/ఇల్లందకుంట: కరీంనగర్‌లో శాతవా హన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలె రామారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఆయన మరెన్నో పద వులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొడిశాల పరమేష్, గోలి కిరణ్, ఉప్పుల అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకలు



ప్రజాపక్షం/జమ్మికుంట: జమ్మికుంట పట్టణం లోని శ్రీలక్ష్మి గణపతి శిరిడి సాయిబాబా మంది రంలో గురు పౌర్ణమి ఉత్సవాలలో భాగంగా ఆది వారం ఆలయ అర్చకులు సముద్రాల ప్రసాదాచా ర్యులు, కిషోర్ ఆచార్యుల ఆధ్వర్యంలో పంచామృ తాలతో నవగ్రహ అభిషేకం నిర్వహించి స్వామివా రిని పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలం కరించారు. వందలాది మంది భక్తులు గురుపౌ ర్ణమి సందర్భంగా సాయిబాబా వద్ద ప్రత్యేక పూజ లను నిర్వహించారు. అన్నదానం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

ప్రజాపక్షం/జమ్మికుంట: విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన జమ్మికుంట మండ లంలోని శంబునిపల్లి గ్రామ పరిధిలోని పరిమల కాలనీలో చోటు చేసుకుంది. బాధితుని వివరాల ప్రకారం కాలనీకి చెందిన చెరుకు రాజయ్యకు చెందిన పాడి గేదె మేత కోసం పొలం వైపుకు వెళ్లింది. గేదె మేత మేస్తున్న సమయంలో గాలి వర్షానికి తెగిపడిన విద్యుత్ తీగ తగలడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. గేదె యజ మాని ఆదివారం ఉదయం గేదె కోసం వెతుకుతుం డగా తెగిపడిన విద్యుత్ తీగల కింద మృతి చెందిన గేదెను గుర్తించాడు. ఈ గేదె విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని బాధితుడు ఆవేదన చెందారు. పాడి గేదె మృతి చెందడంతో తమ కుటుంబ జీవనాధారం కోల్పోయామని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు 40 మంది విద్యార్థుల ఎంపిక

ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి: జిల్లాస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ బాలబాలికల ఎంపిక ఆది వారం జిల్లా కేంద్రంలోని బీఎల్‌ఎన్ గార్డెన్‌లో నిర్వహిం చామని రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు 40 మంది విద్యార్థుల ఎంపిక చేశామని, జిల్లాస్థాయి తైక్వాండో పోటీలకు తైక్వాండో జిల్లా అధ్యక్షులు విద్యార్థుల ఎంపిక చేశామని, జిల్లా స్థాయి అధ్యక్షులు బాజిరెడ్డి జగన్, ప్రధాన కార్యదర్శి కోచ్ మనోజ్‌కుమార్ ఆధ్వ ర్యంలో పర్యవేక్షణలో ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో 70 మంది క్రీడాకారులు పాల్గొనగా 40 క్రీడా కారులు గోల్డ్‌మెడల్, 20 మంది సిల్వర్ 10 మంది బ్రాంజ్ మెడల్స్ సాధించారని, గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులు ఈ నెల 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని



కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కోచ్ మనోజ్ తెలిపారు. కార్య క్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి వెంకటరమణ పాల్గొన్నారు. ఈ క్రీడలకు రిఫరీగా నేహా, గయాజ్ వ్యవహరించారు.

## కార్యకర్త కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకున్నాను...

ప్రజాపక్షం/బాన్సువాడ : వర్ని మండలంలోని పాత వర్ని గ్రామంలో గల వీరభద్ర స్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకుడు యెలమంచిలి శ్రీనివాస్ రావు తనపై కొట్టం మనోహర్ చేసిన వ్యాఖ్యలకు దైవ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కోటగిరి మండల కేంద్రంలో జరిగిన గొడవలో కాంగ్రెస్ నాయకుడు కొట్టం మనోహర్‌కు బెయిల్ కోసం ప్రయత్నించింది తానేనని, దుర్గా ప్రసాద్ అనే లాయర్ ఆయనకు తెలియదన్నారు. బెయిల్ కోసం తనకు లక్ష రూపాయలు ఇస్తే హైదరాబాదులో ఒక జడ్జి సహాయకునికి 20 వేల రూపాయలు ఇవ్వడం జరిగిం దని, బెయిల్ ఆర్డర్ కాపీ 80 వేల రూపాయలను తిరిగి కొట్టం మనోహర్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. తాను




ఎక్కడా బ్రోకరిజం చేయలేదని కేవలం కార్యకర్త కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాలనే ఉద్దేశంతోనే తాను బెయిల్ కోసం ప్రయత్నించానన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ, దశరథ్, గంగా ప్రసాద్, రెడ్డి, రాంబాబు, మోయినోద్దీన్, బాధ్య నాయక్, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాపక్షం/ఎండపల్లి : మండలంలో కొత్తగా పాస్ బుక్ వచ్చిన రైతులు, రైతు భీమా కోసం దరఖాస్తు చేసు కోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు అయ్యోరి వినోద్, అయ్యోరి అజయ్ కుమార్, కుసరి మౌనిక ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 59 సంవ త్సరాల లోపు గల రైతులు అర్హులని, రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తు ఫారం, భూమి పట్టా దారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా, పట్టాదారు యొక్క ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, వివిధ జిరాక్స్ ప్రతులను ఆగస్టు 5వ తేదీ లోపు మీ మీ క్లస్టర్లలోని వ్యవ సాయ విస్తరణ అధికారులకు అందజేయాలని కోరారు. అలాగే గతంలో రైతు భీమా కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులు, ఏమైనా ఇతరత్ర కారణాల వల్ల మార్పులు చేర్పుల కోసం మాత్రం చివరి తేది జూలై 30వ తేదీ లోపు అవకాశం ఉందని, ఇట్టి విషయాన్ని రైతులు గమ నించాలని వారు కోరారు.

## గురుపౌర్ణిమ మహోత్సవం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : భారతీయ సనాతన ధర్మం గురు పరం పరను, గురువులను ఆదరించే విధా నాన్ని శిష్య పరంపర మొత్తాన్ని గురు కుటుంబంగానే భావిస్తారని పూర్వాపేట ఓరియంటల్ విభాగం అధిపతి ఉస్మా నియా విశ్వవిద్యాలయం సాహిత్య మృత ఉపన్యాసకులు డాక్టర్ మేడవరం అనంత కుమార శర్మ అన్నారు. ఆది వారం హౌసింగ్ బోర్డు నిజామాబాద్‌లో గురుపౌర్ణమి సందర్భంగా శ్రీవిద్యా గణ పతి సాహిత్య కళాపీఠం ఆధ్వర్యంలో గురుపూజ దినోత్సవం నిర్వహించి మాట్లాడారు. గురు పరంపరను కొలిచే అదృష్టం మాకు రావటం ఆనందదాయకమన్నారు. జీవన సాఫల్య పుర స్కారాలను డాక్టర్ మేడవరం అనంతకుమారశర్మ, మేడ వరం రామస్వామి శాస్త్రి, సావ గంగాధర్, చిప్పల లక్ష్మీ కాంత్ శర్మ, సత్యానంద శర్మ, డాక్టర్ గోపికృష్ణ కరణం




కృష్ణారావు చిట్యాల శ్రీకాంత్ శర్మ, టి.స్వప్న రాసులకు జీవన సాఫల్య పురస్కారాలను అందించి గురుపూజ నిర్వహించారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా తల్లా వత్సలం మహేష్‌బాబు వ్యవహరించారు. ప్రముఖ పండితులు కుటుంబ సభ్యులతో సహా పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలి : ఎస్ఐ

ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండా లని బోథ్ ఎస్ఐ బి.రాము సూచించారు. వాగులు, కాలువలు, చెరువుల దగ్గరకు వెళ్ళరాదని తెలిపారు. వర్షంలో వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తగా నడిపించాలని సూచించారు. మండలం లోని లోలెవల్ వంతెన వల్ల నక్కలవాడ తో పాటు పలు ప్రాంతాల ప్రజలకు వరద ప్రవాహం పై జాగ్రత్తలు వంటి విషయా లపై అవగాహన కల్పించారు. నక్కల వాడ గ్రామంలో వంతెనలకు ఇరు వైపుల పేరుకుపోయిన చెత్త, కట్టెలు తదితర వాటిని జేసిబి సహాయంతో దగ్గర ఉండి తొలగించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు, డయల్ 100కు సమాచారాన్ని అందించాలని సూచించారు.

## జీవితం మీద విరక్తితో యువతి ఆత్మహత్య



ప్రజాపక్షం/మాక్లూర్: జీవితం మీద విరక్తితో యువతి మృతి చెందిన ఘటన మాక్లూర్ మండ లంలో జరిగింది. ఎస్ఐ సుధీర్ రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మాక్లూర్ మండలం లోని మానిక్ బండార్ తండాకు చెందిన యువతి బనావత్ దివ్య (20) మానసిక స్థితి సరిగా లేక, కళ్ళు కనిపించక, జీవితం మీద విరక్తి చెంది మనస్థాపం చెంది, చున్నితో ఇంట్లో ఉరేసుకొని చనిపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారని, తండ్రి బనావత్ అమర్‌సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## డాక్టరేట్ పొందటం మండలానికి గర్వకారణం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : డాక్టరేట్ పొందటం మండ లానికి గర్వకారణమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఓమయ్య అన్నారు. టియులో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ (సామాజిక సేవా శాస్త్ర విభాగం) నుంచి పరిశోధన చేసి రమేష్ పీహెచ్‌డీ పట్టా పొందారు. ఈ సందర్భంగా ఆదివారం కోటగిరి మండల కేంద్రంలోని యశశ్రీ హైస్కూల్‌లో బాల్యమిత్రుల ఆధ్వర్యంలో పూలమాలలు, శాలు వతో సన్మానించారు. ఈ సందర్భంగా బాల్యమిత్రులు సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, ఎఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడారు. బాల్యమిత్రులు గాంధారికర్ రమేష్ పీహెచ్‌డీ పట్టా పొందటం బాల్య స్నేహితులుగా సంతోషంగా ఉందన్నారు. చిన్నప్పటి నుంచి చదువులో ముందంజలో ఉండేవా డని, పట్టా పొందిన డాక్టర్ రమేష్‌కు అభినందనలు తెలుపుతున్నా మన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు దుబాస్, రాములు, విఠల్‌గౌడ్ పాల్గొన్నారు.

## గురువులను సత్కరించిన శిశుమందిర్ పూర్వవిద్యార్థులు



ప్రజాపక్షం/బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాల 20032004 సంవత్సర పూర్వ విద్యార్థులు ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురు వులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యా ర్థులు మాట్లాడుతూ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో చదివినం దుకు ఎంతో గర్వపడుతున్నామని, క్రమశిక్షణతో మంచి జీవన విధానంలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డామని దీనికి మూలకారణం మాకు విద్యాబుద్ధులు నేర్పిన చదువులే అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమ్య, శృతి, అర్చన, గౌతమి, శిరీష, పద్మ, నిఖిల, రాజేష్, అభినయ్, నాగార్జున, శివకుమార్, రాకేష్, ఉపాధ్యా యులు సుదర్శన్, అనూష, హన్మాండ్లు, రమేష్, సుంకి విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహానికి నూతన కళాశాల భవనం నిర్మించాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహానికి నూతన కళాశాల భవనం నిర్మించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్, స్టూడెంట్ మెనెజ్మెంట్ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో నెలకొన్ని సమస్యలపై ఈనెల 20 నుండి అధ్యయన యాత్రలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలో సాంఘీక సంక్షేమ హాస్టల్‌ను కెవిపిఎస్ బృందం సందర్శించారు.ఈ నేపథ్యంలో వెంటనే పాఠశాల వసతి



గృహానికి నూతన భవనం మంజూరు చేయాలని అన్నారు. అదే విధంగా కళాశాల విద్యార్థులకు వేరుగా హాస్టల్‌ను మంజూరు చేయాలని, సోలార్ యంత్రాలు వచ్చి సంవత్సరం అవుతున్న నేటి వరకు అవి హాస్టల్‌లలో అమర్చలేదని దీని వలన విద్యార్థులు చల్లని నీళ్లతో స్నానం చేస్తున్నారని అన్నారు. వీటితో పాటు వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యాక్షుడు మస్కే నగేళష్, జిల్లా నాయకులు మదాసు నగేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గోసంగి, కుమ్మరి కులస్తుల పోచమ్మ బోనాలు

**ప్రజాపక్షం/కరీంనగర్:** గోసంగి, కుమ్మరి కులస్తుల పోచమ్మ బోనాలలో ఆదివారం సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. బైపాస్‌లోని దేవుళ్లపురిలో ఉన్న పోచమ్మగుడిలో కుమ్మరి కులస్తుల బోనాల పూజలో పాల్గొన్న నరేందర్‌రెడ్డికి డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. పూజ అనంతరం కుమ్మరి కుల ప్రతినిధులు మహిళలు పోచమ్మగుడి అభివృద్ధికి సహకరించాల్సిందిగా నరేందర్ రెడ్డిని కోరారు. జ్యోతినగర్‌లోని సంతోషిమాత దేవాలయం నుంచి గోసంగి కుల ప్రతినిధులు మహిళలు బోనాలెత్తుకుని పోచమ్మగుడి వరకు వెళ్లారు. ఈ బోనాలలో పాల్గొన్న కోమటిరెడ్డి పోచమ్మ గుడి వరకు వెళ్లి పూజలు నిర్వహించారు. కార్యక్రమాలలో కుమ్మరి కుల ప్రతినిధులు రాధారపు శ్రీనివాస్, కోరెపు లక్ష్మయ్య, నాంపల్లి శంకర్, సదానందం, గోసంగి కుల ప్రతినిధులు మామిడిపల్లి రమేష్, కామారపు రమణ, రామచంద్రం, సత్యం, శ్రీకాంత్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, పెద్దిగారి తిరుపతి పాల్గొన్నారు.
వార్తకు ఫోటో ఉంది

## చొప్పదండి ఎస్సైగా జి.అనూష

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి ఎస్సైగా జి.అనూష ఆదివారం బాధ్యతలు చేపట్టారు. చొప్పదండి ఎస్ఐగా పనిచేసిన ఉపేంద్రచారిని కరీంనగర్ ట్రాఫిక్ విభాగానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో 2018 బ్యాచ్‌కు చెందిన జి.అనూషను చొప్పదండి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా నియమిస్తూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో నియోజకవర్గంలోని రామడుగు ఎస్సైగా, అనంతరం రామగుండం కమిషనరేట్ బదిలీపై వెళ్లిన ఆమె ఇటీవలే కరీంనగర్ కమిషనరేట్‌కు బదిలీపై వచ్చారు. చొప్పదండి ఠాణాలో మొదటి మహిలా ఎస్సైగా ప్రస్తుత ఏసిపి మాధవి విధులు నిర్వర్తించగా చొప్పదండి ఠాణాలో రెండవ మహిళా ఎస్సైగా జి.అనూష ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 200709 సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదువుకున్న బ్యాచ్ పూర్వ విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుపౌర్ణమి రోజున ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను విధ్యార్థులు సన్మానించి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రాజయ్య, సంజీవరెడ్డి, ప్రేమ్‌సాగర్, శేఖర్, పవన్, వెంకట్ నాయక్, విధ్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టడేమో...కానీ అంతలోనే...!!

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఇంటి దొంగని ఈశ్వరుడైన పట్టడని అనే సామెతను వినే ఉంటాం కానీ అంతలోనే అరెస్టు...నిర్మల్ పట్టణం లో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో దొంగతనం జరిగిందని,పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కథ అడ్డం తిరిగింది.అంతలోనే కట్టుకున్న భర్తని దొంగతనం చేసినట్లు ..తేలిపోయింది.నిర్మల్ పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై పీటర్ కథనం ప్రకారం స్థానిక మహదేవపూర్ కాలనీ గవర్నమెంట్ స్కూల్ లో ఉదయం స్కూల్‌కి తన భర్త బైక్ పై వెళ్ళింది.సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి డోర్ ఓపెన్ చేసి ఉంది.లోపల బీరువాలో వస్తువులు చిందరవందర గా ఉండటం చూసి వెళ్లి బీరువా చెక్ చేయగా అందులో ఉండే 8 తులాల బంగార ఆభరణాలు కనిపించలేదు.ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించినారని వెంటనే ఆమె స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసిన పోలీస్ లు దర్యాప్తు లో భాగంగా చుట్టుపక్కల సిసిటివి కెమెరాలను పరిశీలించి ఆమె భర్తనే దొంగతనం చేసినట్టు గుర్తించారు.ఆమె భర్తను పట్టుకొని విచారించగా తనే నేరం చేసినట్టు ఒప్పుకున్నాడని,అతని నుండి 3,20,000 విలువ చేసే 8.1 తులాల బంగారు అభరణాలు,6 తులాల వెండి అభరణాలు స్వాధీనం చేసుకున్నారు.ఆమె భర్తను రిమాండ్ కి తరలించారు.ప్రజలందరూ వారి ఇండ్ల ముందు,వ్యాపార సముదాయాల వద్ద సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని నేరాలను అరికట్టడానికి ఇవి ఎంతో తోడ్పడుతాయని పోలీసులు తెలిపారు.

## జిల్లా కేంద్రంలో బీసీ వసతి గృహం ఏర్పాటు చేయాలని సివిల్ జడ్జికి విన్నతి..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉన్నంత పాఠశాలలో న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సివిల్ సీనియర్ జడ్జి రాధికకు జిల్లా కేంద్రంలో బీసీ వసతి గృహం ఏర్పాటు చేయాలని బిసి మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యటగారి సాయన్న ఆధ్వర్యంలో విన్నతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సాయినాథ్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలో 54 శాతం పైబడి ఉన్న బీసీలకు బిసి పసతి గృహం లేనందున ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే ఎస్సీ,బీజీ హాస్టల్లను పాఠశాల పరిసరాలకు దగ్గరగా ఏర్పాటు చేసే విధంగా కుదిచేయాలని కోరారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన సివిల్ జడ్జి రాధిక



సాధ్యమైనంతవరకు సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజలింగం,లింగ గౌడ్,కోర్టు సిబ్బంది,పోలీసులు,వెన్నెల భూమన్న,తులసీదాస్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు రాజీనామా ఎప్పుడు చేస్తారు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించి అమలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆగస్టు 15లోగా ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసినట్లయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి పోటీ చేయనని సవాల్ విసిరిన హరీష్ రావు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. వెంటనే రాజీనామా చేయని పక్షంలో అతనిపై ప్రజలు నమ్మకాన్ని కోల్పోతారన్నారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతలుగా లక్ష వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి రుణమాఫీ చేయకుండా రైతులపై వడ్డీభారాన్ని వేసి ఆర్థిక ఇబ్బందులకు గురిచేసిన విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్, బిజెపి నాయకులు పనికిమాలిన సవాళ్లు చేయకుండా రైతులకు ఉపయోగపడే హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రంలో గొర్ల సునీల్, సల్పల సాయిలుతో పాటు తదితరులున్నారు.



## జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సంధర్భంగా ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టారు. మహిళా భక్తులు అమ్మవారికి సాంప్రదాయబద్దంగా మంగళహారతి ఇచ్చి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. జయజయ మాత జ్ఞాన సరస్వతి మాత అంటూ నినాదాలు చేస్తూ అమ్మవారిని ఆలయం చుట్టూ పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో 300 మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీభాష్యం నవీన్ కుమారులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి మంగళ శాసనాలను తెలిపారు. అనంతరం అన్న ప్రసాదాలను భక్తులు స్వీకరించారు.



## పౌరా దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నేరడిగొండ :** బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం గురు పౌర్ణమిని పురస్కరించుకొని మహారాష్ట్ర లోని ప్రముఖ బంజారాల పుణ్యక్షత్రమైన పౌరదేవిని సందర్శించుకుని సేవాలాల్ మహారాజ్,జగదంబా దేవిలకు ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలకు జగదంబా దేవి ఆశీస్సులు ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు.



## అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



**ప్రజాపక్షం/చొప్పదండి:** పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆలయంలో అర్చకులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు, పల్లకి సేవ, అభిషేక అర్చనలు చేపట్టారు. సాయి మహిళా సేవా సమితి బృందం, సాయి చాలీసా, హనుమాన్ సాయి పారాయణంలు చేశారు. అనంతరం పాపట్ల రవీందర్ శర్మ వసంత దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతు రెడ్డి, దండ లింగన్న, దూస రాము, తాటిపెల్లి అంజయ్య, పిట్టల లచ్చన, కొత్తపల్లి లక్ష్మణ్‌బాబు, బ్రాహ్మణపల్లి నాగరాజు, దూస లక్ష్మి, నరసయ్య, చిలకలూరి లక్ష్మీరాజం, కొత్తపల్లి శ్రీనివాస్, సాయి మహిళా సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ రక్తదాత అవార్డు అందుకున్న గొల్లపెల్లి నరేష్



**ప్రజాపక్షం/చొప్పదండి:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన సామాజిక కార్యకర్తల రాష్ట్ర స్థాయి అవార్డు ప్రధాన ఉత్సవంలో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, లయన్స్‌క్లబ్ చొప్పదండి వైస్ ప్రెసిడెంట్, బ్లడ్ డొనేషన్ మోటివేటర్ గొల్లపల్లి నరేష్‌కు ఉత్తమ రక్తదాత అవార్డును ప్రధానం చేశారు. తాను చేసిన సమాజ సేవలను గుర్తించి ఉత్తమ రక్తదాత అవార్డును ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, తెలంగాణ రాష్ట్ర ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సంధర్భంగా నరేష్ మాట్లాడుతూ అవార్డును అందుకోవడం సంతోషాన్ని ఇచ్చిందని, అత్యున్నతమైన ఉత్తమ పురస్కార అవార్డుకు ఎంపిక చేసినందుకు వైశ్య ఫెడరేషన్ కమిటీ సభ్యులకు, వైశ్య మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో తమ వంతుగా ముందుకు రావాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 199697 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విధ్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం మొలంగూర్‌లోని విఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఉపాధి రీత్యా వివిధ రంగాలలో పట్టణాలు నగరాలలో విస్తరింపబడిన పూర్వ విధ్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఒకరినొకరు పరిచయం చేసుకుని తమ తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుద్దాల కుమార్, వీరేశం, హెడ్మాస్టర్ సురేందర్, రాజు, సమ్మయ్య, విజయలక్ష్మి, నాటి విధ్యార్థులు అరుణ, సునీత, వాసవి, సువర్ణ, స్వరూప, బండ సతీష్, ఎన్.బుచ్చయ్య, మల్లేశం, మురళీకృష్ణ పాల్గొన్నారు.

# నీట మునిగిన ఇందు కాలనీ

ప్రజాపక్షం/మందమర్రి : మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మంచిర్యాల వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న మార్గంలో గల ఇందు గార్డెన్ ప్రాంతంలో నూతనంగా ఇందు కాలనీ ఏర్పడింది. ఇక్కడ ప్రస్తుతం 150 ఇండ్లను పైగా నిర్మించుకొని సుమారు 200 వందల కుటుంబాలు ఉంటున్నాయి. నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీకి ఎలాంటి సౌకర్యాలు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు జోరుగా వ్యాపారం సాగించి ప్లాట్ల అమ్మకం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ లేకుండానే ప్లాట్లును ఏర్పాటు చేసిన, నిబంధ



నలు పాటించకుండా రియల్ వ్యాపారం సాగించిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించారు. అధికారుల నిర్లక్ష్యం, రియల్టర్ల అత్యాశ ప్రస్తుతం కాలనీ వాసులకు శాపంగా మారింది. గత నాలుగు రోజుల నుండి ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలకు వరద నీరు వచ్చి కాలనీల్లోని ఇండ్లను ముంచెత్తుతున్నాయి. కాలనీ మొత్తం జలమయం కావడంతో కనీసం నిత్యవసర వస్తువులకు కూడా బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఇందు కాలనీ నీటి దాటి నుండి కాపాడాలని మున్సిపాలిటీ వారికి మొరపెట్టుకుంటున్నారు. తమ గోడును పట్టించుకోవాలని ఆ కాలనీవాసులు వేడుకుంటున్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణి

ప్రజాపక్షం/దండేపల్లి: దండెపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన తరాల శంకరవ్వ కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ దండేపల్లి ఆధ్వర్యంలో ఆదివారం నివన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గుండా బ్రదర్స్ సహకారంతో నిత్యవసర సరుకులు రెండు నెలలకు సరిపడా బియ్యం జడ్పి మాజీ చైర్మన్ మర్రి ప్రవీణ్ రెడ్డి, రవి చేదుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు కట్ట వెంకటేష్, ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యురాలు ఆకుల నవీన లక్ష్మ ణ్, అధ్యక్షుడు చెన్నవేని భాను ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి యాదవ్, కార్యదర్శులు నాగుల శ్రీమన్నారాయణ, ముదురుకొల్ల సురేష్, రాంపల్లి మహేష్, సంగెమ్ సుజాత, గడికొప్పుల వినోద్, సభ్యులు గురువయ్య, పుసర్ల సత్తన్న, విజయ్, గంగన్న పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో భాగంగా దాదాపు 12 లక్షల రైతులకు దాదాపు 6 వేల 100 కోట్ల రూపాయలలు రుణ మాఫిలో భాగంగా రైతులకు మాఫీ చేయడం జరిగిందని అన్నారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఇదే కాదు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రతీది నెరవేర్చడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సిద్దార్థ దేవయ్య, కిసాన్ జిల్లా అధ్యక్షుడు కస్తూరి సత్యనారాయణ, మంఆజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి లో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం

ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతిలో 9.8 జీ. పి. ఏ సాధించి బాసర ట్రిపుల్ ఐటి లో సీట్లు సాధించిన బూర్ల శృతి, అనవేన అక్షయలను ఆ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే వీరికి ప్రోత్సాహకంగా నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎం.పి.పి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు కుందారపు బాపు, తెలుగు ఉపాధ్యాయులు అశోక్,ప్రధానఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల జాతర

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ ఏరియాలో గల మహంకాళి ఆలయంలో ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో నిర్వహించే బోనాల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోనాల కమిటి అధ్యక్షుడు తుమ్మ రమేష్ చేతుల మీదుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు, తొలిబోనం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిర్పూర్ ఎంఎల్‌ఏ పాల్వాయి హరీష్‌బాబు శివాని దంపతులు విచ్చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ అమ్మవారు అనుగ్రహంతో సిర్పూర్ నియోజకవ్గం అభివృద్ధి చెందాలని, పాడి పంటలు, పిల్లా పాపలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. అదే విధంగా



సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్, నాయకులు కోనేరు కృష్ణ, పాల్వాయి సుధాకర్ రాజకుమార్, విచ్చేసి అమ్మవారి పట్టు వస్త్రాలు, బోనం సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు సోమనాథం, వీర స్వామి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/గొల్లపల్లి: మండలంలో కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు.




మండలంలోని ప్రజలు రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ కింద, కరెంట్ తీగల కింద, నివసించకూడదని తెలిపారు. అలాగే పశువులను చెట్ల కింద, కరెంట్ పోల్స్ కింద కట్టి వేయకూడదన్నారు. వాగులు, ఒర్రెలు, నీరు ఎక్కువగా ప్రవహించే సమయంలో వాగులు దాటకూడదని అన్నారు. చెరువులు, మత్తడి పోసే సమయంలో చేపల కోసం నీటిలోకి దిగకూడదని చెప్పారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించకుండా అందుబాటులో ఉన్న తెలిసిన వారి ఇండ్లలో గానీ, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీలు, రైతు వేదికల యందు, ప్రస్తుతం నివాసం ఉండాలని ప్రజలకు సూచించారు. అందుబాటులో నివాస స్థలం లేకుంటే పోలీసులకు సమాచారం ఇస్తే రెవెన్యూ అధికారుల సహకారంతో పునరావసం కల్పిస్తామని ఎస్సై తెలిపారు. వాగులు ఉప్పొంగి, చెరువు కట్టలు తెగి, చెట్లు పడిపోయిన, కరెంట్ స్థంభాలు కూలిపోయిన, శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూలిపోయిన వెంటనే పోలీసులకు అలాగే అందుబాటులో ఉన్న సంబంధిత అధికారులకు సమాచారం తెలియజేయాలని ఎస్ఐ సతీష్ పేర్కొన్నారు.

## ప్రతీ ఒక్కరు బిమా పథకం కల్గి ఉండాలి

ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్: బ్యాంక్ ఖాతాదారులు ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా భీమా పథకాలను కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాస్పల్లి శాఖ మేనేజర్ సాయి చరణ్ అన్నారు. సార్సాల గ్రామానికి చెందిన మేకల పెంటక్క ఇటీవల అనారోగ్య కారణంగా మృతిచె చెందడంతో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాస్పల్లి శాఖలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం కింద 436 రూపాయలు భీమా కట్టి ఉండడంతో ఆమె భర్త నామిని మేకల బాపుకి శనివారం రూ. 2 లక్షల భీమా పరిహారం చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ రాస్పల్లి శాఖలో ఖాతాలు కలిగి అర్హులైన ప్రతీ ఒక్కరు భీమా చేసుకోవడం వలన దురదృష్ట వశాత్తు మరణం సంభవిస్తే వారికి భీమా సౌకర్యం ఉంటుందని అన్నారు. కావున అందరూ తప్పకుండా భీమా చేసుకోవాలని తెలిపారు. బ్యాంకు



ద్వారా అందించబడే వివిధ ఇన్సురెన్స్, పొదుపు పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కష్టార్జితమైన సొమ్మును ప్రైవేటు వ్యక్తల దగ్గర కాకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాస్పల్లి శాఖలో కామధేను కల్పతరు పథకాల ద్వారా పొదుపు చేసుకోవడం వలన అత్యధిక వడ్డీని అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు జగదీష్, ప్రవీణ్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు

ప్రజాపక్షం/ఇల్లందకుంట: ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను కరీంనగర్ జిల్లా ఫిషర్మేన్ కాంగ్రెస్ చైర్మన్ బండి మల్లేష్ ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సన్మానిచారు. కార్యక్రమంలో వీణవంక ఫిష



ర్మెన్ కాంగ్రెస్ మండల చైర్మన్ ఎల్లవేణి సదయ్య, డీఏఫ్‌సి వైస్ చైర్మన్ పెసరు కుమారస్వామి, కందుల శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా డైరెక్టర్ పాల్గొన్నారు.

## సందర్శకులకు అనుమతి లేదు..



ప్రజాపక్షం/నేరడిగొండ : మండలంలోని కుంటల జలపాతానికి ఎగువన అధిక వర్షలు పడడం వల్ల నీటి ఉధృతి ఎక్కువగా ఉన్నందువల్ల పర్యాటకులకు అనుమతి లేదని ఎఫ్ఆర్ ఓ గణేస్ తెలిపారు.పర్యాటకులు వర్షాలు తగ్గేంతవరకు జలపాతానికి రావద్దని వచ్చిన వారిని అనుమతించకుండా తిరిగి పంపడం జరుగుతుందని పేర్కొన్నారు.మండలంలోని కుంటాల ఎక్స్ రోడ్ వద్ద అటవీ శాఖ పోలీస్ సిబ్బంది పహారకాస్తు పర్యాటకులను అనుమతించకుండా బందోబస్తు నిర్వహిస్తున్నమన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా గురువుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/వెల్గటూర్ : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం వద్ద గురు పౌర్ణమి పురస్కరించుకుని హర్ష, శ్రీ హర్ష జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకులు వారి కళాశాలలో గత 20 సంవత్సరాలుగా అధ్యాపకులుగా సేవలు అందించిన వారికి సన్మానించిన యాజమాన్యం, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్య వ్యవస్థలో ప్రయివేట్ అధ్యాపకుల సేవలు వెలకట్టలేనివి, వారు నిరంతర విద్యా శ్రామికులు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎర్రం శెట్టి మునీందర్, సిరిపురం ప్రసాద్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఆత్మహత్యయాత్నానికి పాల్పడిన ఎంఐఎం మాజీ మండల అధ్యక్షులు మృతి

ప్రజాపక్షం/ ఇచ్చోడ : ఆత్మహత్యయాత్నానికి పాల్పడిన ఇచ్చోడ మండల ఎంఐఎం మాజీ అధ్యక్షులు మోసిన్ (40) ఆదివారం మరణించాడు. స్థానిక ఎస్ఐ నరేశ్, కుటుంబ సభ్యులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన ఇరు వురి యువకుల మధ్య గత కొన్ని నెలల క్రితం భూ క్రయవిక్రయాలు జరిగాయి. మధ్యవర్థిగా మోసిన్ ఉన్నారు. క్రయవిక్రయాల్లో గడువు ముగిసిపోవడం, డబ్బులు చెల్లించడంలో జాప్యం కావడంతో మోసిన్ పై తీవ్ర ఒత్తిడి పెంచారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఒత్తిడిని తట్టు కోలేక గత అయిదు రోజుల క్రితం ఇచ్చోడలో పురుగుల మందు సేవించాడు. స్థానికులు గమనించి ఆదిలాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆసు పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ కు తర లించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య షేక్ సల్మా (మాజీ ఎంపీటీసీ) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం



ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండలంలోని పోతారం, ఓడేడ్ గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్ల శోభ, రజిత ఆధ్వర్యంలో రెండు సంవత్సరాలు నిండిన చిన్నారులచే సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రజిత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు. అలాగే రెండున్నర సంవత్సరాలు నిండిన చిన్నారులకు అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా నమోదు చేసుకుని వారికీ అక్షరాభ్యాసం చేయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రజిత, శోభ తోపాటు ఆయాలు కనుకమ్మ తో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.